కథ

"ఎదురు దెబ్బలు"

శ్రీ జయంతి కుమారస్వామి

సుబ్రహ్మణ్యానికి ఆపూట మరేమీ తోచడంలేదు, తను వెళ్లి సీతక్కయ్యను చూడాలి. ఎన్నాళ్లో అయింది అక్కయ్యను చూచి. మనస్సులో గుబులు గుబులుగాఉంది. అక్కయ్యకు ఏం తీసుకు వెళితే బాగుంటుంది? దానికి చేగోడీలన్నా, పూలుఅన్నా ఎంతో మనసు. అమ్మతో చెప్పి చేగోడీలు చేయిస్తే-? అమ్మో ఈలలూ పాలలూ తీసి అసలు ప్రయాణమే పనిలేదు. పూలు వెళుతూ వెళుతూ కొనవచ్చు. అతనికి అరికాళ్లు దురద పెడుతున్నట్లుంది: కళ్లుమూసుకొన్నా, తెరిచినా నవ్వుతూ వాళ్ల అక్కయ్య కనబడుతోంది. వెనకనుంచి, ఏంరోయ్, ఎప్పుడొచ్చావ్? అని పలకరిస్తున్నట్లే ఉంది.

సుబ్రహ్మణ్యం ఆరాత్రి ఎలాగో అలాగే అక్కడ గడుపదలుచుకొన్నాడు. తెల్లారుతూందనగా బయలు దేరితే, ఝాంపొద్దెక్కేసరికి అక్కయ్యగారి ఊరికి నడిచిపోవచ్చు. శనాదివారాలు అక్కడ ఉండి, మళ్లీ బడివేళకు వొచ్చేసెయ్యొచ్చు. ఆరాత్రి అతనికి భోజనం సరిగ్గా సయించలేదు. నిద్ర పట్టలేదు. అంతా కలత నిద్ర. అర్ధరాత్రి నిద్రమెళుకు వొచ్చింది. సప్తమహర్షులింకా ఆచింత చెట్టుమీదికి పోలేదు అప్పటికిగానీ, 4 గంటలు కావు.) అమ్మను లేపి చెప్పే వెళ్లడమా? చెప్పకుండా పోతే అమ్మ నాన్నా కోప్పడరూ. వొచ్చేప్పుడు అక్కయ్యనుగూడా తీసుకొనివస్తే సరి. ఎవ్వరూ ఏమీ అనరు. ఏమనగ్గా...అక్కయ్య సర్దే నేస్తుంది. ఊలిక్కిపడి లేచాడు. తెల తెలవారుతోంది. కళ్లు నులుముకొంటూనే బయలు దేరాడు. చరచరా నడవడం మొదలుపెట్టాడు. నిన్న సాయంత్రం పూలు తీసుకెళ్దామను కొన్నాడు. కానీ ఇప్పుడు పూలు ఎల్లా దొరుకుతై? మన అక్కయ్యేగా? అక్కయ్యకు ఏమన్నా తీసుకెళ్లితీరాలి గానీ...వీలుకాకుండా వొచ్చింది గదా ప్రయాణం 4, 5 మైళ్లు నడిచేప్పటికి కాళ్లు నొప్పెట్టినై. మళ్లీ వెనక్కి తిరిగిపోదామా అనిపించింది. కాస్సేపు కూర్చున్నాడు. బస్సులు వొస్తున్నయి. పోతున్నయి. బస్సు తారసిల్లినప్పుడల్లా జేబులు తడుముకొన్నాడు. జేబులో డబ్బు ఏమీ లేదని తెలుసు. ఐనా అతను తడుముకొన్నాడు. లేతకాళ్లేమో, ఎదురు తిరిగి మోరాయించినవి. పట్టుదలగా అతను ముందుకు సాగాడు. సగంనడిచాడు. కాళ్లేపుకూచుండామనిపించింది. పొద్దు స్నేహ సూర్యుడు ఎన్ని ఎన్ని రంగులైనా మారుతాడ. పచ్చిగడ్డిమీద ఎండపడి ఎంతో బాగుంటుంది. మెరుస్తుంగి. కాలవగట్టు మీద కాళ్లేపు కూచున్నాడు. కాళ్లకిందనుంచి నీళ్లు బలబలమంటూ మెలికలు తిరుగుతూ పోతున్నై. తూంలోపల చేపలు, సన్నని చిన్న చిన్న చేపలుంటై. నీళ్లల్లో తల ముంచి మనం కాళ్లేపన్నా ఉండలేమే-చాపలు ఎలా ఉంటాయో? వాటికి అక్కడ కూడా ఊపిరాడుతుందికాబోలు. యిహ యింత నడవాలి. అబ్బా వెనక్కి తిరిగిపోతే? అటైనా యింతా నడవాలిసిందేగా. అమ్మా నాన్నా ఏమంటారో! ఆరుగో బస్సు పోతోంది. పొద్దెక్కుతోంది లేచాడు.

పదిమైళ్లూ నడిచేసరికి తలప్రాణం తోకొస్తు వచ్చింది. ఊరివతల చెరువులో కాళ్లేపు చేసులు, మెహమూ కడుక్కొన్నాడు. అరికాళ్లు ఎర్రగా పచ్చి పుళ్లల్లే ఉన్నై. అక్కయ్యగారింటికి దారితీశాడు. వెనకనుంచి వాళ్ల అక్కయ్య వొచ్చి కలుసుకుంది. బుజాన ఉలికిన గుడ్డలూ, మంచినీళ్ల బిందా, తడిగుడ్డా. 'ఏంరా' అని పలకరించింది. అక్కయ్య బాగా ఎదిగింది. తను ఊరికే చూస్తున్నాడు. "ఆమ్మ నాన్నా ఏరిరా?" అంది. నే నొక్కణ్ణే వొచ్చానన్నాడు సుబ్రహ్మణ్యం. సరాసరి యిద్దరూ యింటికి వచ్చారు. దారిలో ఒకరోజిద్దరో మీ తమ్ముడా? అంటూ సీతమ్మను పలకరించారు. అవునమ్మా అంటూ అక్కయ్య బదులు చెప్పింది.

యింట్లోకి వెళ్లగానే, 'ఏంరోయ్ ఎప్పుడొచ్చావని' సీతమ్మ ఆతణ్ణి పలకరించింది. 'దా కాళ్లు కడుక్కో' అంది. ఆవిడికి పళ్లు ఎడం. పళ్లు ఎడం అయినవాళ్లకు కోపం ఎక్కువట. ఎప్పుడో అమ్మ అంది. కాళ్లు కడుక్కొనే వచ్చానన్నాడు సుబ్రహ్మణ్యం. మీ అక్కయ్యతో మాట్లాడావా అంది ఆవిడ. 'లే!' అన్నాడు అతను. "అప్పుడే మాట్లాడేశా..." అంది ఆవిడ. చాప పరిచిఉంది. తనను కౌగిలించుకొనే పడుకున్నాడు. "ఏ బస్సులో వచ్చావురా?" అంది ఆవిడ. నడిచి వొచ్చానంటే-ఎక్కిరిస్తుందో ఏమో అనిపించింది అతనికి. ఊరుకొన్నాడు. "నాతో మాట్లాడకూడదా ఏమిటి?" అంది ఆవిడ. కళ్లంతా గడుసువాళ్లే! అప్పుడే ఆవిడ సాధించటం మొదలు పెట్టింది. అక్కయ్యను రోజూ రోజూ ఎంత కోసుకుతింటోందో?

'నిద్రవొస్తోందండీ' అన్నాడు సుబ్రహ్మణ్యం. కళ్లు మూసుకుపోతున్నై. కనురెప్పలు బరువుగా ఉన్నవి. చీమ చిటుకైనా వినిపించేట్టుగా ఉంది వళ్లే. నిద్ర పట్టినట్లు వుంటోంది. 'ఎడీవీరూ' అంటూ అక్కయ్యవొచ్చింది. మాట్లాడికిలే ఈ నెప్పావిడ యింకా ఏమంటుందోనని అతను కిమిన్నాస్తిగా ఊరుకున్నాడు. నిద్దరొచ్చినట్టుందే పసిబెళ్లవకి అని ఆవిడ అంది. ఆ విడుగుణం పోనిచ్చిందికాదు. 'నెప్పవు' అనేస్తోంది. గొంతుకలో కోపం లేదేమరి. ఏమో, కీళ్లు అనాలిసినమాటలు నెమ్మదిగా అనేస్తారుగాబోలు. అక్కయ్య ఏమీ మరిమాటలేకుండా వెళ్లిపోయింది. బావ ఎక్కడికెళ్లాడో...? చేలోకేమన్నా వెళ్లాడేమో ఎప్పుడొస్తాడో.

"సుబ్బూ, సుబ్బూ" అంటూ సీతమ్మ లేపింది. లేవలేక లేవలేకని ద్ర లేచాడు సుబ్బు.

"అన్నానికిలే!"

"కాళ్లేపుండి తింటాలేవే"

"ఝాం పొద్దెక్కింది. తిందుగాని లే."

"అబ్బ ఉండలే"అంటూ అతను అటు వేపు తిరిగాడు. అన్నంతిని మళ్లీ పడుకుందుగాని లే. అంటూ సీతమ్మ తెముణ్ణి నిద్ర లేపింది. దొడ్లో బాదంకాట్టుకింద అతను నీళ్లోసుకున్నాడు. వాళ్ల బావ అప్పుడే మడిబట్ట కట్టు కూర్చున్నాడు. ఇందాకటి ఆవిడ అన్నంవడ్డిస్తోంది. వొళ్లు తుడుచుకొని గబగబా వెళ్లి బావపక్కన పీటమీద కూచున్నాడు.

"బొట్టుపెట్టుకోవూ" అన్నాడు బావ.

"ఊఁహూఁ"

"వాకిలి బొట్టెందుకూ?"అంది ముసుగా విడ అమ్మో నిమిషంలో తేలికచేసి పారేస్తోంది.

"పెట్టుకుంటా" అన్నాడు సుబ్రహ్మణ్యం. రోషంవొచ్చిందిట్రా అంది ఆవిడ. అక్కయ్య నవ్వుతూ నంచుంది. ఇదుగో అంటూ బావ అద్దమూ చుక్కచిప్పా యిచ్చాడు. తనకు రోషంవొచ్చిందిగదా ఆమాటకు, అక్కయ్యకూ రోషంరాదేం? పిల్లింటికొచ్చాక దానికి రోషం పోయిందా?

"ఏమిటోయ్, మీఊరి విశేషాలూ" అన్నాడు బావ అన్నంకలుపుకొంటూ

"ఏముస్తై, ఏంలేవు"

"మీ తమ్ముడు ఆడుకుంటున్నాడా?"

"ఆ"

"వొస్తూనే నిద్దరోయావ్, నడిచి వొచ్చావా ఏం"

ఆవలిస్తే పేగులెళ్లకెళ్లేటున్నాడే ఈయన!

"వాడుమన్తో సరిగ్గామాట్లాడ్డురా. యింపాకా అంతే-" అంది ఆవిడ. అదుగో అప్పుడే పల్లబు పెడుతోంది.

"ఊ" అన్నాడు సుబ్రహ్మణ్యం.

"తెల్లారిగట్టేబయలు దేరావా?

"ఊ"

"మీవాడు మితభాషాపరేమే? ఊఁ, ఆలతో సరిపెడుతున్నాడూ" అన్నాడు బావ. అక్కయ్యనవ్వింది. అక్కయ్యఎంతిలో మారిపోయింది? కూచి అంటే చాలు, రోషపడే అక్కయ్య ఇలా నవ్వుతుందేం.

ఎన్నో క్లాసు చదువుకున్నా"

"డెబ్బయ్ పస్కాండు."

ఇందాకటినుంచీ వాళ్లు తనను అవచ్చేం? అల్లరిగా అడిగితే అల్లరిగానే జబాబు చెప్పాలి. అంతే. అంధరూవొక్కసారి నవ్వారు.

"డెబ్బయ్ పస్కాండు చదువుకున్నావుటోయ్. ఆరిచిచింద్రీ! డెబ్బయిపస్కాండులో తొమ్మిదో అట్టం చెబుతున్నారా ఇప్పుడు?"

"తొమ్మిదో అట్టం అంటే-" అని అడిగాడు సుబ్రహ్మణ్యం. ఆమాట అతను ఇదేవినడం.

"తొమ్మిదో అట్టం అంటేనా, డెబ్బయ్ పస్కాండు అన్నమాట"

సుబ్రహ్మణ్యానికి చిన్నతనం వేసింది. వెధవావిడ గమన్తుగా చూస్తోంది. సుబ్రహ్మణ్యానికి ఏమీ తోచడంలేదు. ఏమిటో అందరూ కలిసి కావాలని ఎక్కిరిస్తున్నట్లుంది.

"నాన్న ఊళ్లో ఉన్నాట్రా" అని అంది అక్కయ్య. గాలితిరిగింది. "ఆఁ" అన్నాడు తమ్ముడు.

ఎప్పుడూ వొక్కమాటైనా రాడేంరా" అంది సీతమ్మ. తనఇంటికి తల్లి దండ్రి రావాలనీ, తన్నుదూలి సంతోషించాలనీ ఆపిల్లడ్డ అనకోటంలో ఉండే సూచర్యం అంతా ఆమె గొంతులో ఉంది.

"ఏమెస్తారు పాపం ఆయనమాత్రం; మొహం చెల్లద్దు-" అని పెళ్లుగ అంది వెధవావిడ. సుబ్రహ్మణ్యానికి అన్నంరయించలేదు. అక్కయ్యకేసి చూచాడు. సీతమ్మ తలవొంచుకొని అన్నంకేసి చూస్తూనే ఉంది. నవ్వుతూ నవ్వుతూనే నివిషంలో అగ్నిహోత్రం ఘట్టించడం ఆవాళ్ల విద్య. అంగుళానూ తలకుమానిన వాళ్లు. సుబ్రహ్మణ్యం రోషంకొద్దీ మానాన్నేం చేశాడూ మొహం చెల్లకపోటానికీ" అని తలఎత్తి అన్నాడు.

బావగారు తన అప్పను కొరకొర చూచాడు. ఆవిడ గమనించలేదు. ఆవిడ అన్నంతినేటానికి కాబోలు పొయివద్దకి వెళ్లింది.

"ఏంలేదులే-"అని సీతమ్మ తనూ గద్దెస్టుగా అంది. పీల్లందరూ ఏదో దాస్తున్నారు; అంటున్నారు. అనే చేమిటో ప్రూర్తిగానే అనెయ్యరాదూ, దాగుడుమూతలు ఆడేబరులూ. బావగారు తెల వొంచి అన్నంకలుపుకున్నాడు. 'తినవేరా' అని అక్కయ్యఅంది. ఆ అనడంలో ప్రేమా లేదు, కోపమూలేదు. అంది. తనూ అన్నం ముద్ద తీసుకోబోయాడు. కానీ, ఊఁహు. ముద్ద నోట్లోకిపోయేట్టులేదు.

"ఏంతేశాడేం మానాన్న" అని రోషం కొద్దీ రెట్టించాడు. నవ్వులల్లా నవ్వులయినై బావగారు తలఎత్తి ఏకో అనబోయి ఆగాడు. ఆవిడ వంటింట్లోంచి వొస్తూ-"ఏంలేదు, నీ కెందుకు తినరా-" అంది పిండ కొరివిపెట్టి నెత్తిన నీళ్లుచల్లినట్టుంది సుబ్రహ్మణ్యానికి.

"ఏం చేశాడో చెప్పండే నేను తిన్న!" అన్నాడు అతను.

ఏంచేశాడా, యిరుగో యిస్తానని తీసుకొని-మొహంచాటేశాడు"అని కుండపగలకొట్టినట్లు అంది. 'ఎందుకే ఇప్పుడవన్నీ' అన్నాడు బావ. 'మీడబ్బేం ఎగ్గయ్యంలెండి' అని లేచాడ, విస్తరిదగ్గిన నించి సుబ్రహ్మణ్యం. అతనికి కోపం ముంచుకొచ్చింది. అన్నం ముందుకాకబోతే-ఆనిక్క అడ్డగూడదూ?

"ఆఁ ఆఁ" అన్నాడు వాళ్ల బావ.

"ఆఁ, ఆఁ" అంది ఆవిడానూ.

"అదేమిట్రా" అంటూ లేచింది వాళ్ల అక్కయ్య. గబగబా అతను అడుగు లేసుకొంటూ దొడ్లోకి వెళ్లాడు. బావగారు తెల్లపోయి చూస్తున్నాడని అతనికితెలీదు. "నే నేమన్నానని-" "అంటూ వెధవావిడ వంటింట్లో గింజుకొంటోంది. చుట్టం చూపుగా వొచ్చిన తనసే సరిగా అన్నం తినని పోయారే పిల్లు...నూరిపోశే అని అక్కయ్యను ఎంతకాల్చుకు తింటున్నారో ననిపించింది సుబ్రహ్మణ్యానికి.

'అదేమిట్రా' అంటూ సీతమ్మవొచ్చి చేయిపుచ్చుకుంది. 'నేనురానే' అన్నాడతను.

"బావుండదు రారా" అంది.

"ఏం బావుండదే"

"ఏమన్నా అనుకొంటార్రా"

"చావమను"

"ఛా, తప్పు అనగూడదు"

"అనగూడదేం? అంతగాబితే నువ్వు పడవే! పీళ్ళయింటి కొచ్చాక నీకు రోషం చచ్చిపోయినట్లుంది. నాన్న తీసుకున్నాడో లేదో. అల్లా అంటుంటే ఆవిడ. ఆ విడఅంటే అయన చూస్తూ ఎందుకు ఊరుకొన్నాడూ. 'నేనురాను' అంటూ అతను ఆవేశంకొద్దీ అన్నాడు. నూటలు యింట్లోఉన్న బావగారికి అక్కడక్కడ వినబడ్డాయి.

"దా రా, దా" అన్నాడాయన.

సుబ్రహ్మణ్యం మాట్లాడలేదు.

"నువ్వురాకపోతే-నేనూ లేస్తున్నాన్రోయ్" అన్నాడాయన. "సుబ్రహ్మణ్యం వినిపించుకోలేదు. చరాచరావొచ్చి లాగూ చొక్కా తొడుకున్నాడు. వాళ్లఅక్కయ్య ఎంత బలవంతంచేసినా అతను ఆగలేదు. కాళ్లు పుళ్లల్లే ఉన్నయ్యనిగూడా గమనించలేదు.

"నెమ్మదిస్తున్నానే అక్కయ్యా" అని మాత్రం అన్నే, వొద్దంటూన్నకొద్దీ బయలుదేరాడు. కాస్తనడిచేప్పటికి కాళ్లు ఎదురుతిరిగినై. సుబ్రహ్మణ్యం గమనించలేదు. తోబుట్టువును చూద్దామని వచ్చాడు తను. నిమిషమైనా అక్కయ్యదగ్గిర ఉంటు పడలేదు. ఆ యెత్తెత్తు ముండ వొచ్చింది మెందలుకొనీ ఏవేవో పుల్లవిరుపు మాటలు అంటూనే ఉంది. సరిగ్గా అన్నమైనా తిననిచ్చిందికాదు. ఎందుకని ఊరుకున్నాడుగానీ... ఏమైనా అంతేఇది పనికిరాదు. మొహం చెల్లక నాన్న రాలేదుట. దీనికి మొహం చెల్లకేనా ఉత్తట్టుకు తిరిగందీ? నాన్నతో చెబితేనా...తగ్గట్టు శాస్తిచేస్తాడు. ఐనా, ఏబ్బ యావ మొగాళ్లకుగానీ, తన కెందుకూ? సుబ్రహ్మణ్యం ఈ వరసన ఆలోచిస్తూ నడుస్తున్నాడు. ఉక్రోష పడుతున్నాడు. ఆవేశంకొద్దీ లేకిల్లబారు ఇంటికేసి నడుస్తున్నాడు. తనలో తాను దిగ్గరగా మాట్లాడుకొంటూనే నడుస్తున్నాడు. కాళ్లు స్వాధీనం తప్పేట్టునై నడవనీటంలేదు. అలానే నడుస్తున్నాడు. అరికాళ్లు పగిలినట్లు బాగా ఎర్రబడినై. అబ్బ లెక్కినై. అలానికి ఏడుపొచ్చింది. తెలుపొంత్రించి వచ్చాడు. సుఖంవక్కపోగా ఎదురు హూనం హూనంఅయింది. అలిగి తప్పినప్పుడు ఓటి తెండు సాగ్గ అతను కూలబడ్డాడు గానీ కూచోలేకపోయినాడు. ఆవేశం త్వరత్వరగా నడిపించింది. కళ్లనీళ్లు పర్యంతమైనై ఇంటికి వచ్చాడు. ధైర్యం తెయరగా వొస్తేదారిన ఇంట్లోకి వెళ్లాడు "ఎక్కడికి పోయావురా?" అంటే పెల్లి. కొయ్యలా నిలబడ్డాడు. తల్లి తలెత్తింది. సుబ్రహ్మణ్యం కళ్లనీళ్లు చూచింది. దగ్గిరకి వచ్చింది నెమ్మదిగా అడిగింది. చెప్పాళు "నెప్పకుండా వెళ్లొచ్చా?" అని తల్లి కోప్పడింది. "అమ్మా! అన్నం పెట్టవు తే" అని కొడుకు అడగ్గానే ఆవిడ కరిగి నీరైంది. దగ్గిరకూచుని అన్నం తినిపిస్తోంది. తండ్రి వొచ్చాడు.

"ఎక్కడికెళ్లాడే వీడు?" అన్నాడ. ఆగొంతులో ఎంతైనాఉంది. తల్లి చెప్పింది. తల్లి ఆసరాతో, "వాళ్లకు బుద్ధిలేదు నాన్నా" అన్నాడు.

"నీకేప్పింది బుద్ధి? ఏం, ఏంచేశాడు?" అన్నాడు తండ్రి. సుబ్రహ్మణ్యం చకిరుడై చూస్తున్నాడు.

"ఎవరు వెళ్లమన్నారా? చెప్పకుండా వెళ్లేంతపనేం పట్టిందీ?" అని ఆయన అన్నాడు. తండ్రిగొంతుకలో కోపం అణిచినా అణగటంలేదు. పొద్దున వెతికివేసరి నప్పటినుంచీ ఆయన కోపం అల్లా పైకి వస్తూఉంది.

ఆతలను మాసిన ముంత దెప్పటం, తను అన్నం తినకుండా లేచిగానటం చెప్పాడు. సుబ్రహ్మణ్యం. దీంతో పైనా జాలి పుడుతుందేమోనని.

"ఎందుకు వెళ్లినట్లూ? ఎందుకు అల్లా పోట్లాడివచ్చినట్లూ?" అన్నాడాయన.

తండ్రిని మాట మిగిలినంగుకు తను వాళ్లను కాదనివొచ్చాడు. తినను తండ్రి మెచ్చుకొంటాడనీ వాళ్లను నెప్పగ్గుచ్చు కొట్టినట్లు చేస్తాడనీ అనుకున్నది కాస్తా రంగంలో కలిసింది.

"నాన్నా నువ్వు నిజంగా తీసుకొన్నావా?" అన్నాడు సుబ్రహ్మణ్యం.

"నాన్నా లేదు, నల్లబొగ్గులూ లేవు. యీరా మరెప్పుడైనా చేస్తే వీపు చీరేస్తాను. వేలెడున్నావో లేదో అప్పుడే ఇలా ఐతే ఎల్లా? బుద్ధిలేదూ. ఎవరితోనూ నెప్పకుండా వెయ్యకుండావెళ్లి పోట్లాడి వస్తావా? ఛీ సిగ్గులేదూ." అని నాన్నగారి వెళ్లాడు రంధ్రి. సుబ్రహ్మణ్యం కళ్లనీళ్లు కళ్ల కుక్కుకున్నాడు. ఇక్కడా అతనికి అన్నం సయించలేదు. రాత్రి తన అరికాళ్లకు నోరు వెచ్చని ఆముదంరాస్తూ, 'అల్లా రాగూడదురా. అక్కయ్య ఏడవదూ' అంది తల్లి. ఆ రాత్రికూడా సుబ్రహ్మణ్యానికి నిద్రపట్టలేదు.

భర్తలను దక్కించుకునే ఒడుపు

లింకన్ షైర్ (ఇంగ్లాండు) తాలూకాలోని బర్టన్ గాగిల్స్ అనే ఊళ్ళో 160 మంది ఇల్లాళ్ళు వివాహం శన్యమయేలాగో తెలుసుకున్నారు. వాళ్ళల్లో 15 మంది స్త్రీ శాలలో గోష్ఠి చేస్తూఉండగా భర్తలను దక్కించుకునే దెలాగ అనే ప్రశ్న తర్కించారు. అందుకు ఈ నవరస ప్రణాళిక రచించారు.

1. వానికి సుష్టుగా మంచి భోజనం తిన్నంతా కడుపునిండా పెట్టు.
2. వాని పాదరక్షలు ఎన్నడూ రుల పకు. నిన్న కేకలు వెయ్యనీయకు.
3. పచ్చికూరలు అధికం వండకు.
4. కలుపుకొని నిభాయించు.
5. ఓటాట అనడానికి, పడటానికి సిద్ధపడిపోండు. అలాగే ఇతరత్రా.
6. వానితో ఎన్నడూ వాదనచేయకు.
7. తానే నీకు అభిరాముణ్ణి అనుకోనీ.
8. రొట్టె ముక్కంత తాల్మి, పాల తరగవంటి ఆపేక్ష, సహనము; హాస్యపు జల్లు-అవసరం.
9. వానికి ముచ్చటయేలాగు వేషధారణ

ఈ ఊరికి సినిమా పదిమైళ్ల దూరాన ఉంది. హాలీవుడ్‌లో భర్తలను దక్కించుకునే యుక్తి లేదు సరేకదా మార్పు పేర్పుల రంధి ఉందనే సంగతి తెలియదేమో!

తెలిసికి కొలబద్దలు

మనుష్యులు తెలిసి వర్తించెందుకు వేదని ప్రొఫెసర్ లూయిస్ యల్ థర్స్టన్ విశ్వసిస్తున్నాడు. ఈయన షికాగో విద్యాలయంలో మనశ్శాస్త్రశాస్త్రంలో ఉన్నాడు ఉన్న తెలివిని వాడుకోమని ప్రజలకు నచ్చజెప్పి బప్పించటమే పెద్ద చిక్కుదనుకున్నాడు ఈయన. నీ శక్తిసామర్థ్యాలను బట్టి, వాటికుండే సాంగత్యాన్ని బట్టి నీ బుద్ధిమత్తను నెప్పడం, జ్ఞాపకం, భావనాశక్తి, తొందరగా నిశ్చయించుకోగలగటం, మాపు, గ్రహింపు కీతెలిబట్టి నెప్పవచ్చును. బాగా దూరగలిగి తెలివిగాలు ఘట్టంలో వెంటనే కావలసిన అంకెచూచుకోగలవానికి ఘనానాఉంది. అయితే అందులో తప్పబడేవాడు మందు దనికాదు. మరికొన్నిట్లో వాని కన్న తెలివి మీరి ఉండవచ్చును.

బుద్ధి పరీక్షలు అనేకంచేసి ఎంగులో పాటవమో ఎందులో హీనతో తెలుసుకొని వారి వారి శక్తులను లాభపాటిగా వినియోగించుకునే ఉపాయం నెప్పవచ్చునంటాడు. తెలివికికొలబద్ధ కనుక్కోవలెనని 1915 నుంచీ నాలుగైదు వందల బుద్ధి పరీక్షలు నిర్ణయించాడు.

మనుష్యులోఉండే సాధారణుల బుద్ధి ప్రాయం పన్నాలుగేళ్ళు కూడాన ఉంటుందనేది భ్రమఅని ఈయన చెబుతున్నాడు. మామూలు తెలివి మామూలు తెలివి వంటూకు.

ఓమించండి—
అంతశ్శుచికి
ఆండ్రూస్
మీ శరీరాన్ని ఆరోగ్యంగా నుంచును.

ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్టు
ఆరోగ్యకర ఫానీయం-బలవర్ధక విరేచనకారి

7,500 కేసులు నయమైనవి
టాన్‌సినాల్
TONSINOL



40 దినములకు రు. 9, 20 దినములకు రు. 5
వీ. పీ. చార్జీలు వేరు.
టాన్‌సినాల్ అన్నిమందులషాపుల్లో దొరకును.
టాన్‌సినాల్ లేబరేటరి,
53. గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.

శతంకనిగ్రహ
మాత్రట్టు
సుప్రసిద్ధమైన ఇండియన్ టానిక్. బలము, ధార్ఢ్యము, ధాతుపుష్టికి లూ మాత్రలు దివ్యమైనవి. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1—4—0.

ఆతంకనిగ్రహ ఫార్మసి,
26, బ్రాడ్వే, మద్రాసు.

దొరుకు చోట్లు:
1. శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పాడ్కురోడ్, బెజవాడ.
2. ఆనంద్ ఫార్మసి, మచిలీపట్నం.
3. ఎం. వెంకటనారాయణ, వాడ్‌కీంగ్, కాకినాడ.



దోమతెరలు
మంచి పట్టు, ఎక్కువ రాయము మన్నును. గట్టి తెల్లని దోమతెరలు.

పొడవు	వెడల్పు	ఎత్తు	మామూలు రకం రు.	మేలు రకం రు.	స్పెషల్ రకం రు.
6½ అ॥	3½ అ॥	3½ అ॥	6	7	8
6½ అ॥	4 అ॥	4 అ॥	7	8	9
6½ అ॥	4½ అ॥	4½ అ॥	8	9	10
7½ అ॥	5 అ॥	5 అ॥	9	10	11
8 అ॥	6½ అ॥	6½ అ॥	10	11	12

ప్యాకింగు, పోస్టేజి రు 1-4-0 ఏ 3 ఆర్డరులైనను పోస్టేజి ఉచితం. జాబులు ఆంగ్లమున వ్రాయుడు.
BRITANNIA STORE (C P. 6),
103, Hari Ghosh Street, Calcutta.

RIMI PRODUCTS
ప్రొడక్టులు
వైద్యులకు సహాయకారిగా నుండి రోగులకు గుణము కలిగించును.
అమియోపిల్: పొందురోగమునకు (రక్తక్షీణతకు) నిస్సత్తువునకు అమోఘమైన మందు. ధర 20 బిళ్లలు రు 1-14
కలోకిల్: అన్నివిధములైన నొప్పులకు దివ్యౌషధము. అజీర్ణపు కడుపునొప్పులను, గుండెనొప్పులను, తలనొప్పిని, పార్శ్వపునొప్పులను తగ్గించును. బహిష్టు నొప్పులు (ముట్టుశూలు) కూడా వెంటనే తగ్గించును. ధర 12 బిళ్లలు అ 8
పి. ఎస్. ఆర్. 3: బలమునకు, దాదుపుష్టికి, కామశక్తికి యుక్తమైనదిమందు వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్య జీవితానందము కలిగించును. ఇది పురుషులకుమాత్రమే. ధర 25 బిళ్లలు రు 5/-.
పైరెక్సిల్: మలేరియా జ్వరమునకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. ఆరంభదశలో నున్న బోరజ్వరమును మిగత అన్నిజ్వరాదులను (టైఫాయిడ్ తప్ప)నివారించుటొక్కటే ధము. ధర 10 బిళ్లలు అ 8
వివరములు. యేజన్సీకరయలు మాన్యుఫాక్చరర్లనుండి తెలిసికొనవచ్చును.
THE RESEARCH INDIAN MEDICAL INSTITUTE, LTD.,
103, Armenian St., G. T., Madras.

"పొడవు సరిపోయింది; గుండెలు బలంగావున్నాయ్"—
డాక్టర్లు యిలా 'సర్టిఫై' చేసినతరువాతనే కొన్ని శాఖలలో ఉద్యోగాలు యిస్తారు. అదొక విధానం.
కాని, నిజంగా బలమైన కండరములు, నిబ్బరమైన గుండెలు వుంటేనే లోకంలో అందరికీ జీవనం. కాని అనేకమందికి ఆ భాగ్యంలేదు. అందువల్ల "జీవామృతము" అవసరమవుతుంది. సుమ్మ-చేపాలకు, బలహీన శరీరాలకు "జీవామృతము" పుష్టిని, నిబ్బరాన్ని కలిగిస్తుంది. ఆస్థి శరీరశక్తులను వృద్ధిపరుస్తుంది మీరు యేపనిలో నియుక్తులైనా సమర్థతతో నిర్వహించి విజయవంతమైన ఫలితం గడపగలరు

కండరముల పుష్టికి గుండెల నిబ్బరానికి ప్రముఖ పీయూషము

జీవామృతము
ఆయుర్వేద వాతామృతము
మిదరాసు

ప్రపంచ వీరులంగూడ
కాపాడుటకు అశక్తులైన
ఒక నవమోహనాంగియొక్క
పిపాస గాథ.

సినిమాతారలలో నూతనముగా వెలసిన
సుశీలరాణి
తన సంగీత నటనాకౌశలముచే
దేవిగనుగా ప్రేక్షకుల తన్మయులనుగా
జేసినది చూడుడు.

ద్రౌపది
మహాభారతములోని ఒక ఘట్టమును తయారుచేసిన
న్యూ హన్సువారి నూతన చిత్రము
సహాయతారలు:—చంద్రమోహన్, డేవిడ్, మహజర్‌ఖాన్, దీక్షిత్, బద్రిప్రసాద్, తదితర ప్రఖ్యాత నటులర్గము.
మరియు
రాంగోపాల్
(అంతర్జాతీయ విఖ్యాతిగాంచిన నటుడు)
డైరెక్షన్ అండ్ ప్రొడక్షన్:
బాబురావు పటేల్

గొప్ప ప్రారంభము
1—6—45
ప్రభాత్
(బెంగుళూరు.)

రాబోయే మాస్టర్
స్టార్
మద్రాసు.

శ్రీనివాస పిక్చర్సు సమర్పకులవారి విడుదల.

త్వరలో విడుదల కానున్నది! పౌరాణిక శృంగారచిత్రము!
గుంటూరు - సరస్వతీ
తెనాలి - సత్యనారాయణ
రాజమండ్రి - కృష్ణా

శ్రీవల్లి
(సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కోయిబాటిక వల్లిని వివాహమాడిన ప్రేమగాథ)
తారాగణం:
కుమారి రుక్మిణి (భక్తవారనర్ ఫేమ్) టి. ఆర్. మహాలింగం,
N. S. కృష్ణన్ & T A మధురం.
ఎస్రియా రిలీజ్

త్వరలో విడుదల కానున్నది!
CHAMRIA TALKIE DISTRIBUTORS,
MADRAS — BEZWADA — GUNTAKAL — SECUNDERABAD.